# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 207 | బుధవారం 18-12-2024 | పేజీలు : 8 | వెల-6






## రాష్ట్రపతి ముర్ముకు
## చంద్రబాబు, పవన్ స్వాగతం

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలికారు. ఏపీ పర్యటనకు వచ్చిన ద్రౌపది ముర్ముకు గన్నవరం విమానా శ్రయంలో వీరు పూల బొకేలు ఇచ్చి స్వాగతించారు. ఏపీ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లతో పాటు టీడీపీ ఎంపీలు, బీజేపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనం తరం రాష్ట్రపతికి పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఆ తర్వాత రాష్ట్రపతి రోడ్డు మార్గంలో మంగళగిరి బయలుదేరారు. ఎయిమ్స్ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.





రాబోయే2025నూతన సంవత్సరానికల్లా ప్రొద్దుటూరు మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంటుందనే ప్రచారం సాగుతోంది. కచ్చితంగా కౌన్సిల్లో మెజారిటీ సాధించి మున్సిపాలిటీపై టీడీపీ జెండా ఎగురవేయగలమనే నమ్మకంలో టీడీపీ నేతలు ఉన్నారు. కానీ వైసీపీ ఛైర్‌పర్సన్, ఇద్దరు వైస్ ఛైర్మన్లపై అవిశ్వాసం పెట్టి దించాలా.. లేక మెజారిటీ సభ్యులతో కౌన్సిల్లో తామనుకున్న అంశాలు ఆమోదం పొందితే చాలా అనే విషయంపై టీడీపీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆచితూచి అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ఛైర్మన్ పదవి దక్కాలంటే 2/3వ కౌన్సిలర్లు ఉండాలి. కానీ కౌన్సిల్లో పలు అంశాలు ఆమోదం పొందాలంటే సగానికి కన్నా ఒక్కరు ఎక్కువ ఉన్నా చాలు. ఈ మేరకు మెజారిటీ సభ్యులను తమవైపు తిప్పు కోవడానికి పెద్దగా శ్రమించాల్సిన అవసరం లేదని టీడీపీ భావిస్తోంది.

వివరాలు 2లో



# జగన్ అడ్డాలో
# టీడీపీ నయా స్కెచ్..

### మరో వివాదానికి తెరలేపిన
## కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ప్రియాంకగాంధీ ఆందోళన వారికి మద్దతుగా నిలవాలని స్లోగన్లు రాసి ఉన్న బ్యాగుతో పార్లమెంటుకు మొన్న 'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగుతో వచ్చిన ప్రియాంక




## మరో గోడౌన్ పై అనుమానం ఉంది

మరో గోడౌన్ లో కూడా తనిఖీలు చేస్తామన్న మనోహర్ ప్రజలకు చెందాల్సిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపాటు తప్పు చేసిన వాళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య

2లో




### ఎల్లుండి నుంచి కుప్పంలో
## నారా భువనేశ్వరి పర్యటన

- 4 రోజుల పాటు కొనసాగనున్న భువనేశ్వరి పర్యటన
- 4 మండలాల్లో వివిధ వర్గాలను కలవనున్న సీఎం చంద్రబాబు అర్ధాంగి
- డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేక సమావేశం

2లో



### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంగళగిరి శాలువా బహుకరణ
### మంత్రి లోకేష్ బాటలోనే భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి

పల్లె వెలుగు అమరావతి (డిసెంబర్ 17)

మంగళగిరి చేనేతలంటే ఆయ నకు వల్లమాలిన అభిమానం. చేనేత లు తమ ఆత్మబంధువులని చెప్పే మంత్రి నారా లోకేష్ కేవలం మాట లకు మాత్రమే పరిమితం కాకుండా ఆచరణలో అభిమానాన్ని చూపుతుం టారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరి చేనేతలకు మంత్రి నారా లోకేష్ తోపాటు ఆయన భార్య బ్రాహ్మణి, తల్లి భువనేశ్వరి అనధి కార బ్రాండ్ అంబాసిడర్లుగా మారా రు. అవకాశం వచ్చిన ప్రతిసారీ మంగళగిరి చేనేత వస్త్రాలను ప్రమోట్ చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము ఎయిమ్స్ లో కాన్వకేషన్ కార్యక్రమానికి విచ్చే శారు. ఈ సందరరేగా మంగళ గిరి చేనేతలు నేసిన శాలువను ఆమెకు బహుకరించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ, ఇతర ప్రముఖులను కలిసినపుడు కూడా ఆయన మంగళగిరి శాలువాలతోనే వారిని సత్కరించారు. లోకేష్ భార్య బ్రాహ్మ ణి, తల్లి భువనేశ్వరి మంగళగిరి చీరలను ధరిస్తూ వాటి ప్రాశస్త్యాన్ని ప్రమోట్ చేస్తూ వస్తు న్నారు. ఇదిలావుండగా ప్రతిపక్షంలో ఉండ గానే మంత్రి లోకేష్ మంగళ గిరిలో వీవర్స్ శాలను ఏర్పాటుచేసి, ఇక్కడి చేనేతలు తయారుచేసిన వస్త్రాల మార్కెటింగ్ కోసం టాటా టనేరి యాతో అనుసంధాన వ్యవస్థను ఏర్పా టు చేశారు. పతనావస్థకు చేరు తున్న మంగళగిరి చేనేతను పునరు జ్జీవింప జేసేందుకు మంత్రి లోకేష్‌చేస్తున్న కృషి మంగళగిరిలోని చేనేతలు మురిసిపోతున్నారు.

## మంగళగిరి చేనేతకు
## బ్రాండ్ అంబాసిడర్‌గా మంత్రి లోకేష్



# జగన్ అడ్డాలో టీడీపీ నయా స్కెచ్..

ఏపీలో వైసీపీ ప్రభుత్వం దిగిపోయి ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి 6 నెలల కాలం గడిచిపోయింది. అయినా రాష్ట్రంలో స్థానిక సంస్థలైన కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, పంచాయతీలు అధిక భాగం ఇంకా వైసీపీ చేతిలోనే ఉన్నాయి. అధికారం మారడంతో సహజంగా కొందరు వైసీపీ నుంచి టీడీపీలోకి జంప్ కావడం తప్ప ప్రత్యేకంగా టీడీపీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్లు, మున్సిపల్ పాలక మండళ్లను దక్కించుకోవడంపై దృష్టి పెట్టడం లేదు. ఇందుకు కారణం వైసీపీ నుంచి టీడీపీలోకి ఆపరేషన్ ఆకర్ష్ ప్రయోగిస్తే కౌన్సిలర్ల కోసం పెద్దఎత్తున ఖర్చు పెట్టుకోవాల్సి రావడం ముఖ్యమైంది. అంతేకాకుండా మున్సిపల్ కౌన్సిళ్లు ముగియడానికి ఇక కేవలం ఒకటిన్నర సంవత్సరం సూత్రమే ఉంది. పైగా నాలుగేళ్లు పూర్తికానిదే మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు వీలులేదు. అయితే త్వరలో రెండున్నర సంవత్సరాలకే ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మా నం పెట్టే ఆర్డినెన్సును కూటమి ప్రభుత్వం తీసుకురానుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. వైసీపీలో ఉన్న అంతర్గత విభేదాలు, నా యకులపై అసమ్మతి, అధికార పార్టీలోకి వెళితే స్వంత ప్రయోజనాలు నెరవేర్చుకోవడంతో పాటు వార్డులో అభివ ృద్ధికి నిధులు సాధించవచ్చునే ఉద్దేశంతో పలువురు వైసిపిని వీడేందుకు సుఖంగా ఉన్నారు. ఇలాంటి వారిని పార్టీలోకి లాక్కుని పైసా ఖర్చులేకుండా పాలకమండలిని కైవసం చేసుకోవాలని టీడీపీ నేతలు పావులు కదుపుతున్నారు. అయితే మరికొందరు కౌన్సిలర్లు అఖరుదాకా ఉంటే మెజారిటీ కోసమైనా నాలుగు రూకలు రాలుతాయనే ఆశతో వైసీపీలో ఉన్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రొద్దుటూరు మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్యే నంద్యాల సరదరాజులరెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**మ్యాజిక్ ఫిగరకు చేరువలో..**

ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో 41 వార్డులు ఉన్నాయి. కేవలం ఒకే ఒక వార్డులో టీడీపీ కౌన్సిలర్ గెలుపొందారు. తక్కిన వార్డులను వైసీపీ దక్కించుకుంది. అందులో 11వ వార్డు నుంచి ఎన్నికైన రమేశ్ యాదవ్‌కు ఎమ్మెల్సీ పదవి రావడంతో ఆయన రాజీనామా చేశారు. అంటే 40 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అయితే టీడీపీ నుంచి గెలిచిన 33వ వార్డు కౌన్సిలర్ గాజుల శివజ్యోతి సాధారణ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు వైసిపిలో చేరారు. అదే సమయంలో వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లుపై అసమ్మతితో ఉన్న వైసీపీ కౌన్సిలర్లు పంగనూరు మురళీధర్ రెడ్డి, మునీర్, వైఎస్ మహ్మద్ గౌస్, చింతకుంట సరిత, జంబాపురం వెంకలక్ష్మి టీడీపీ గూటికి వచ్చారు. మరో కౌన్సిలర్ ఇరాానే కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల్లో ఘోర పరాజయం పాలవ్వడంతో వైసీపీ నుంచి టీడీపీకి వలసల పర్వం మొదలైంది. పలు విడతలుగా వైసీపీ నుంచి మోపూరి రేవతి, కొవ్వూరు స్వాతి, రాగుల శాంతి, షేక్ కమాల్ బాషా, అలవలపాటి అరుణాదేవి, పల్లా రమాదేవి, చింపిరి అనిల్ కుమార్ రావు, కోళ్ల అరుణ, గాజుల శివజ్యోతి, మీగడ దీప్తి.. మొత్తం ఇప్పటి వరకు 18 మంది టీడీపీలో చేరారు. అయితే కౌన్సిల్లో పైచేయి సాధించాలంటే 40 మందికి గాను 21 మంది ఉండాలి. అంటే మరో ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు టీడీపీలో చేరితే కౌన్సిల్లో మెజారిటీ వస్తుంది. కౌన్సిల్లో అజెండాలోని అంశాలను ఆమోదించుకోవచ్చు.

**అవిశ్వాస తీర్మానం పెట్టాలంటే...**

మున్సిపల్ చైర్‌పర్సన్ లేదా వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టి పదవుల నుంచి దించాలంటే సభలో మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజారిటీ ఉండాలి. అంటే 40 మంది సభ్యుల్లో కనీసం 28 మంది సభ్యులు ఉండాలి. ఇప్పటికే 18 మంది సభ్యులున్నా మరో పది మంది కౌన్సిలర్లు టీడీపీకి అవసరం. వైసీపీలో మరో ముగ్గురు కౌన్సిలర్లు ఇప్పటికే టీడీపీతో టచ్ ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎక్స్ అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు ఓటు హక్కు ఉంటుంది. ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి కావడంతో ఒక ఓటు టీడీపీకి కలిసి వచ్చినా వైసీపీకి ఎంపీ అవినాశ్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ ఓట్లు దక్కుతాయి.

**ఏడాది కాలానికి ఎవరిని చైర్మన్ చేయాలి...**

అవిశ్వాస తీర్మానం పెట్టి వైసీపీ చైర్‌పర్సన్‌ను పదవి నుంచి దించాక ఎవరిని మున్సిపల్ చైర్మన్ చేయాల అనే సందిగ్ధం కూడా టీడీపీలో నెలకొంది. ఇప్పటికే టీడీపీలో మూడు నాలుగు వర్గాలు ఉన్నాయి. ఒకరికి అనుకూలంగా చైర్మన్‌ను చేస్తే మరో వర్గంలో అసమ్మతి ఏర్పడక తప్పదు. ఈ పరిస్థితిలో వైసీపీ చైర్‌పర్సన్ అవిశ్వాసం పెట్టకుండా కేవలం కౌన్సిల్లో మెజారిటీకి పరిమితం అవుతారని ఎమ్మెల్యే వర్గం భావిస్తోంది.

**మున్సిపల్ పీఠం కాపాడుకునే యత్నంలో వైసీపీ..**

ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పీఠం టీడీపీకి దక్కకుండా కాపాడుకునే యత్నాలు వైసీపీ చేపట్టింది. అందులో భాగంగా చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి, ఆమె భర్త నాగరాజు టీడీపీలో చేరకుండా వారికున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి, ఆయన బావమరిది మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి పలు యత్నాలు చేపట్టారు. అంతేకాకుండా వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొందిన కొందరు కౌన్సిలర్లను పార్టీ వీడకుండా కట్టడి చేస్తున్నారు. కొందరు కౌన్సిలర్లకు తాము ఎన్నికల్లో పెట్టిన డబ్బులు చెల్లించాకే పార్టీ మారాలని షరతు పెట్టారు. దీంతో మరికొందరు కౌన్సెలర్లు డబ్బులు చెల్లించే పరిస్థితి లేక విధిలేని పరిస్థితిలో వైసీపీతో ఉంటున్నట్లు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. టీడీపీలోకి వచ్చేవారికి ప్యాకేజీలు ఇవ్వకపోవడంతో అటు వెళ్లినా లాభమేముంటుందని. మరికొందరు వైసీపీలోనే కొనసాగుతున్నారు. ఏది ఏమైనా ప్రొద్దుటూరు మున్సిపాలిటీ వైసీపీ చేతుల్లో ఉంటుందా ఊడుతుందా అనేది జనవరి నాటికి తేలనుంది.

# జార్జియాలో 11 మంది భారతీయుల మృతి

**పనిచేస్తున్న రిసార్ట్ లోనే దారుణం**

**విషవాయువులే కారణమని ప్రాథమికంగా నిర్ధారణ**

**స్థానికుడితో కలిపి మొత్తం 12 మంది దుర్మరణం**

జార్జియాలోని స్కై రిసార్ట్ లో 12 మంది సిబ్బంది చనిపోయారు. వీరిలో 11 మంది భారతీయులేనని, మరొకరు స్థానికుడని అధికారులు తెలిపారు. రాత్రిపూట రిసార్ట్ మూసివేశాక తమ గదిలో పడుకున్న వారంతా పడుకున్నట్లే మృతి చెందారు. ప్రాథమిక విచారణ తర్వాత రిసార్ట్ సిబ్బంది మరణానికి కార్బన్ మోనాక్సైడ్ వాయువే కారణమని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గుడౌరిలోని రిసార్ట్ లో చోటుచేసుకున్న విషాదంపై భారత రాయబార కార్యాలయం స్పందించింది. 11 మంది భారతీయులు చనిపోయారని నిర్ధారించింది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేసింది.




గుడౌరీలోని రిసార్ట్ లో ఈ నెల 14న మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలపై ఎలాంటి గాయాలు కానీ, గాయాల ఆనవాళ్లు కానీ లేవని చెప్పారు. సిబ్బంది కోసం కేటాయించిన గది రిసార్ట్ రెండో అంతస్తులో ఉందని, దాని పక్కనే జనరేటర్ ఉందని వివరించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో జనరేటర్ ను ఆన్ చేసి ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. అయితే, కార్బన్ మోనాక్సైడ్ వాయువు ఎలా విడుదలైందనే వివరాలు కానీ, సిబ్బంది మరణాలకు కచ్చితమైన కారణం కానీ తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. సిబ్బంది మరణానికి కారణం గుర్తించేందుకు దర్యాప్తు జరుపుతున్నట్లు వివరించారు.

# డొనాల్డ్ ట్రంప్ కు కోర్టులో చుక్కెదురు




**హష్ మనీ కేసును కొట్టేయలేమన్న జడ్జి**

**ఇప్పటికే దోషిగా తేల్చిన న్యూయార్క్ కోర్టు**

**శిక్షను నిరవధికంగా వాయిదా వేసిన వైనం**

అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు న్యూయార్క్ కోర్టు భారీ షాకిచ్చింది. హష్ మనీ కేసులో ఇప్పటికే ట్రంప్ ను దోషిగా తేల్చగా.. ఈ కేసు నుంచి రక్షణ కోరుతూ ట్రంప్ దాఖలు చేసిన పిటిషన్ ను కొట్టేసింది. అధ్యక్షులకు కేవలం అధికారిక చర్యలకు సంబంధించిన కేసుల్లోనే రక్షణ ఉంటుంది తప్ప ఇలాంటి కేసుల్లో కాదని స్పష్టం చేసింది. హష్ మనీ కేసును కొట్టేయలేమని జడ్జి జువాన్ మర్చన్ తేల్చిచెప్పారు.

హష్ మనీ కేసులో ట్రంప్ పై విచారణ జరిపిన మన్ హట్టన్ కోర్టు నవంబర్ లో ఆయనను దోషిగా తేల్చింది. పోర్న్ స్టార్ కు డబ్బులు ఇచ్చిన విషయం నిజమేనని నిర్ధారించింది. అయితే, ఈ లోగా ఎన్నికలు జరగడం, ట్రంప్ గెలవడంతో కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రంప్ కు శిక్షను నిరవధికంగా వాయిదా వేసింది. ఈ క్రమంలోనే క్రిమినల్ విచారణ ఎదుర్కోకుండా అధ్యక్షుడికి రక్షణ ఉంటుందని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ట్రంప్ కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారించిన కోర్టు తాజాగా ఆయనకు రక్షణ కల్పించే అవకాశం లేదని స్పష్టం చేసింది. ఒకవేళ కోర్టు ఈ కేసును కొట్టివేయకుంటే శిక్ష అభియోగాలు ఎదుర్కొంటూ వైట్ హౌస్ లోకి అడుగుపెట్టే తొలి అధ్యక్షుడిగా ట్రంప్ నిలవనున్నారు.

హష్ మనీ కేసు..

డొనాల్డ్ ట్రంప్ గతంలో స్టార్మీ డానియల్స్ అనే పోర్న్ స్టార్ తో సన్నిహితంగా గడిపారనే ఆరోపణలు ఉన్నాయి. 2016 లో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేసి గెలిచిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల సమయంలో స్టార్మీ డానియల్స్ నోరు విప్పకుండా ఉండేందుకు 1.30 లక్షల డాలర్లను ట్రంప్ ముట్టజెప్పారని ఆయన ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. దీనినే హష్ మనీ అంటున్నారు. ఎన్నికల ప్రచారం కోసం సేకరించిన విరాళాల సొమ్మును ఇలా దుర్వినియోగం చేశారని, దీనికోసం తప్పుడు రికార్డులు సృష్టించారని ట్రంప్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో పాటు మొత్తం 34 అంశాల్లో ట్రంప్ పై నేరారోపణలు నమోదయ్యాయి.

## మరో వివాదానికి తెరలేపిన

# కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ

'పాలస్తీన్' అని రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి పార్లమెంట్‌కు వచ్చి వివాదానికి తెరతీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ.. ఆ మంటలు చల్లారకముందే మరో వివాదానికి కేంద్రబిందువు అయ్యారు. పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనార్టీలపై దాడుల నేపథ్యంలో వారికి మద్దతుగా నిలవాలన్న స్లోగన్ రాసి ఉన్న బ్యాగ్‌ను ధరించి కనిపించారు.

ప్రియాంక బ్యాగ్ సూర్తితో ఇతర ప్రతిపక్ష ఎంపీలు కూడా అలాంటి బ్యాగులనే ధరించి నిరసన తెలిపారు. సోమవారం ప్రియాంక లోక్‌సభ జీరో అవర్‌లో మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతున్న దారుణాలపై గొంతెత్తాలని కోరారు. బంగ్లాదేశ్‌లోని హిందువులు, క్రిస్టియన్ల భద్రతపై ఢాకాతో దౌత్యపరమైన సంప్రదింపులు జరపాలని కోరారు.

ప్రియాంకగాంధీ వరుసగా పాలస్తీన్, బంగ్లాదేశ్ పేర్లతో కూడిన బ్యాగులు ధరించి పార్లమెంటుకు రావడం తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రియాంక బ్యాగ్ నిరసనలపై బీజేపీ తీవ్రంగా మండిపడింది. దేశంలోని సమస్యల కంటే విదేశాల్లోని ఆందోళనలకే ఆమె ప్రాధాన్యం ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపైనా ప్రియాంక స్పందించారు. తాను ఎలాంటి దుస్తులు ధరించాలో ఎవరు నిర?యిస్తారని ప్రశ్నించారు. తనకు నచ్చినవే ధరిస్తానని చెప్పుకొచ్చారు. తన ట్విట్టర్ హ్యాండిల్ చూస్తే ఈ విషయంలో తన వ్యాఖ్యలన్నీ ఇలాగే ఉండడాన్ని గమనిస్తారని పేర్కొన్నారు.

# మరో గోడౌన్ పై అనుమానం ఉంది

పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం గోడౌన్ నుంచి మాయం అయిన అంశంలో వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. పేర్ని నాని గోడౌన్ లో తనిఖీలు నిర్వహించిన అధికారులు అందులో ఉన్న బియ్యాన్ని మచిలీపట్నంలోని మార్కెట్ యార్డుకు తరలించారు.

ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో గోడౌన్ పై కూడా అనుమానం ఉందని... తనిఖీ చేస్తామని తెలిపారు. ప్రజలకు చెందిన బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని మండిపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని తెలిపారు. తప్పు చేసిన వాళ్లు చట్టం చేతుల్లోంచి తప్పించుకోలేరని చెప్పారు. తమ ప్రభుత్వంలో కక్ష సాధింపు చర్యలు ఉండవని అన్నారు.

## ఎల్లుండి నుంచి కుప్పంలో

# నారా భువనేశ్వరి పర్యటన

ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అర్ధాంగి నారా భువనేశ్వరి ఎల్లుండి (డిసెంబరు 19) నుంచి కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. భువనేశ్వరి 4 రోజుల పాటు 4 మండలాల్లో పర్యటించనున్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు.

ముఖ్యంగా, డీఎస్సీ అభ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చిరు వ్యాపారులకు ఉపయోగపడే తోపుడు బళ్లు, దివ్యాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేయనున్నారు. భువనేశ్వరి పర్యటన నేపథ్యంలో టీడీపీ శ్రేణులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నాయి.

# 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి అంబానీ, అదానీ ఔట్!

**వ్యాపారాలతోపాటు వ్యక్తిగతంగానూ సవాళ్లు ఎదుర్కొన్న కుబేరులు**

**జులైలో 120 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద ఆ తర్వాత 100 బిలియన్ డాలర్లలోపునకు**

**అదానీ సంపదపై ప్రభావం చూపిన అమెరికా ఆరోపణలు**

భారత కుబేరులు ముకేశ్ అంబానీ, గౌతం అదానీ ఇద్దరూ వంద బిలియన్ డాలర్ల క్లబ్ నుంచి బయటకు వచ్చేశారు. వారి వ్యాపారాలతోపాటు వ్యక్తిగత సంపద విషయంలోనూ ఇద్దరూ సవాళ్లు ఎదుర్కోవడం వల్లే ఈ క్లబ్ నుంచి బయటకు రావాల్సి వచ్చిందని 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది.

అంబానీ ఎనర్జీ, రిటైల్ వ్యాపారాల ప్రదర్శన అనుకున్నంతగా లేకపోవడం కూడా ఈ క్లబ్ నుంచి బయటకు రావడానికి ఒక కారణమని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. జులైలో అంబానీ సంపద దాదాపు 120.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో అంబానీ తన కుమారుడు అనంత్ వివాహానికి దాదాపుగా 600 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. అంబానీ ఇటీవల డిజిటల్ ప్లాట్‌ఫాంలు, రిటైల్ బ్రాండ్లపై దృష్టి సారించారు. రిటైల్ వ్యాపారంలో ఇటీవల వృద్ధి, లాభాలు మందగించాయి.

ఇక, అదానీ విషయానికి వస్తే భారతీయ అధికారులకు ముడుపుల వ్యవహారంలో అమెరికాలో కేసు నమోదైన తర్వాత అదానీ సంపదలో క్షీణత మొదలైంది. జూన్‌లో అదానీ సంపద 122.3 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అయితే, అమెరికా ఆరోపణలు, కేసులు, అంతకుముందు హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ సామ్రాజ్యానికి సవాళ్లు ఎదురయ్యాయి. ఫలితంగా ఆయన సంపద 100 బిలియన్ డాలర్ల లోపునకు పడిపోయింది.



# రహదారుల భద్రతా ప్రమాణాలకు పటిష్ట చర్యలు






### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 17 .పల్లె వెలుగు** :జిల్లాలో రహదారుల భద్రతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కానారేన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రత సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, డిటిసి ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ప్రమాదాలను అరికట్టి ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో సూచించిన అజెండా అంశాలకు తీసుకున్న చర్యల నివేదికలు సంత ృప్తికరంగా లేవని కలెక్టర్ స్పష్టం చేస్తూ వచ్చే సమావేశానికి పూర్తిస్థాయి చర్యలు తీసుకొని ఖచ్చితమైన భద్రతా ప్రమాణాల ఏర్పాట్లు చేసినట్లు నివేదికలు ఇవ్వాలన్నారు. నంద్యాల పట్టణంలో గుర్తించిన 23 బ్లాక్ స్పాట్లో ఎలాంటి చర్యలు చేపట్టారని కలెక్టర్ ఆరా తీశారు. శాంతిరాం మెడికల్ కాలేజీ, చాబోలు, కుందు బ్రిడ్జి, బొగ్గులైన్ తదితర బ్లాక్ స్పాట్ లలో అవసరమైన స్పీడ్ బ్రేకర్లు, ఎలిమినేషన్, గుర్తింపు సూచికల బోర్డులు, జిగ్ జాగ్ బారికేడింగ్ తదితర పనులు చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బొమ్మల సత్రం నుండి నూనెపల్లె బ్రిడ్జి వరకు 2.4 కిలోమీటర్ల రోడ్డు పనులను సంబంధిత కాంట్రాక్టర్ చే క్లియర్ ఉన్నచోట వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుంచి నెలకోసారి సమావేశాలు నిర్వహించాలని ప్రతి సమావేశంలో గత సమీక్షలో తీసుకున్న చర్యలు క్షేత్రస్థాయిలో క్విక్ గా అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న ఏడు జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులలో సంయుక్త తనిఖీలు నిర్వహించి ప్రమాద ఘంటికల ప్రదేశాలను గుర్తించి తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమలు చేయాలన్నారు. చెప్పాం చేశామన్న రీతిలో కాకుండా ప్రయాణికులకు ప్రయోజనకరంగా ఉండి ప్రాణ భద్రత కల్పించాలన్నారు. గుత్తేదారు సపోర్టు లేకపోయినా, నిధుల కొరత వున్నా తమ ద ృష్టికి తెస్తే రాష్ట్రస్థాయిలో సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో బారికేడ్స్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పాఠశాలలు, కళాశాలలు ప్రజలకు విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. 1033 హెల్ప్‌లైన్ బోర్డులు, %యూూ% బటన్ నొక్కడం, ప్రతి టోల్ ప్లాజా లో అంబులెన్స్ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలన్నారు. ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల తదితర ముఖ్య కూడలి రద్దీ ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై ప్రత్యేక ద ృష్టి సారించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్, ట్రాఫిక్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.లి

లిజిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ప్రధాన రహదారిలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించడంతోపాటు స్పీడ్ బ్రేకర్ల ముందు, వెనుక భాగాల్లో పెయింటింగ్ వేయాలన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు డిఎస్పీలు రోడ్డు ప్రమాదాలకు సంబంధించి హిట్ అండ్ రన్ కేసుల బాధితులకు పరిహారం చెల్లింపుపై ఆర్డీఓలతో సమన్వయం చేసుకొని నివేదికలు ఇవ్వాలన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించండి






### -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 17 .పల్లె వెలుగు** ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గ ృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి చేపట్టాల్సిన మౌలిక వసతుల ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కానారేన్స్ హాలులో ప్రభుత్వ సంక్షేమ వసతి గ ృహాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని 37 ఎస్సి, బిసి ఇతర సంక్షేమ వసతి గ ృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక ద ృష్టిసారించి పనులు ప్రతిపాదించి పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేసుకోవాలని సంబంధిత సంక్షేమ అధికారులు, ఇంజనీర్లను ఆదేశించారు. వసతి గ ృహాల్లో నీటి సౌకర్యం ఉన్న మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, మస్కిటో నెట్ లు, విద్యుత్ పరికరాలు, తలుపుల మరమ్మతులు, పై కప్పు లీకేజీ, ఫ్లోరింగ్, ప్రహరీ గోడలు తదితర పనులకు ప్రభుత్వం 8.29 కోట్ల రూపాయలను విడుదల చేసిందన్నారు. ఈ మేరకు సంబంధిత ఇంజనీరింగ్, సంక్షేమ అధికారులు సంక్షేమ వసతి గ ృహాల్లో పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఎస్టిమేట్లు తయారుచేసి పరిపాలన ఉత్తర్వులు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్లైన్లో సంబంధిత పనులకు టెండర్లు పిలిచి పనులు అప్పగించి జనవరిలో పనులు ప్రారంభం కావాలన్నారు. చేపట్టిన మౌలిక వసతుల పనులన్నీ ఫిబ్రవరి నెలాఖరిలోపు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పూర్తి చేసిన పనులన్నింటికీ మార్చి 1 లోపు బిల్లులు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, ట్రైబల్ వెలొర్, ఏపీఈడబ్ల్యూఐడిసి, ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీరాజ్, సమగ్ర శిక్ష అభియాన్ ఇంజనీర్లు, వసతి గ ృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కిసాన్ మేళాకు రైతులు తరలి రావాలి:

### మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్....



**వెలుగోడు డిసెంబర్ 17పల్లె వెలుగు** రైతులు తమ సమస్యలకు పరిష్కారాలు కనుగొనటానికి ఈనెల 18 న నంద్యాల పట్టణంలో నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు తరలి రాలన్నారు. ఈ మేళా నంద్యాల వ్యవసాయ పరిశోధన కేంద్రంలో నిర్వహించనున్నట్లు వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు.

పవన్ కుమార్ మాట్లాడుతూ, ఈ కిసాన్ మేళాకు రాష్ట్ర మంత్రులు మరియు వ్యవసాయంలో నిషా?తులైన సాంకేతిక నిపుణులు పాల్గొంటారని తెలిపారు. రైతులు ఈ అవకాశం వినియోగించి తమ వ్యవసాయ సంబంధిత సమస్యలకు సత్వర పరిష్కారాలను పొందవచ్చని ఆయన చెప్పారు.

రైతులకు సహాయం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అందరూ ఈ మేళాకు హాజరై సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

## రేపు టీడీపీలో చేరనున్న మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని




వైసీపీకి రాజీనామా చేసిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల నాని రేపు టీడీపీలో చేరుతున్నారు. రేపు ఉదయం 11 గంటలకు టీడీపీలో చేరుతున్నట్టు ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడించారు. ఆళ్ల నాని టీడీపీలోకి రావడం పార్టీ శ్రేణులకు ఇష్టం లేదని... ఈ విషయాన్ని హైకమాండ్ ద ృష్టికి కూడా తీసుకెళ్లానని చెప్పారు. కానీ, హైకమాండ్ కీలక నిర?యం తీసుకుందని, అధిషా'నం నిర?యాన్ని గౌరవిస్తున్నామని తెలిపారు. వైసీపీ కుటుంబానికి సన్నిహితులు, జగన్ హయాంలో మంత్రులు, ఎమ్మెల్యేలుగా ఉన్న నేతలు ఇప్పుడు టీడీపీ వైపు చూస్తున్నారని బడేటి చంటి అన్నారు.

రెండు నెలల క్రితం వైసీపీకి, పార్టీ పదవులకు ఆళ్ల నాని రాజీనామా చేశారు. పార్టీ పరంగా టీడీపీ ఎలాంటి హామీ ఇవ్వలేదని... ఆళ్ల నాని స్వఛరేదంగానే టీడీపీలో చేరుతున్నారని సమాచారం.

## సోషల్ మీడియానే తట్టుకోలేని రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా?: కేటీఆర్

**కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్న కేటీఆర్**

**100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్**

**రేవంత్ రెడ్డికి ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారన్న కేటీఆర్**




బీఆర్ఎస్ సోషల్ మీడియా బ ృందాన్నే తట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఈ హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... వంద శాతం రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్ చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని నిరూపించాలన్నారు. రూ.12 వేల కోట్లకు మించి రైతు రుణమాఫీ కాలేదన్నారు.

లగచర్ల ఘటనలో అమాయక రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి 35 రోజులు అవుతోందన్నారు. పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డికి ఓటేసి గెలిపించినందుకు కొడంగల్ నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎవరూ సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు.

## ఎట్టకేలకు డిప్యూటీ సీఎం పవన్ ను కలిసిన యువ రైతు నవీన్

**పవన్ ను కలిసేందుకు ఎడ్లబండిపై బయల్దేరిన నవీన్**

**హిందూపురం నుంచి మంగళగిరి వచ్చిన వైనం**

**27 రోజుల పాటు 760 కి.మీ పయనం**

**ఈ ఉదయం పవన్ అపాయింట్ మెంట్**




రాష్ట్రంలో రైతుల పరిస్థితులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ద ృష్టికి తీసుకురావాలన్న యువ రైతు నవీన్ ప్రయత్నం ఫలించింది. పవన్ కల్యాణ్ ఆ రైతుకు అపాయింట్ మెంట్ ఇచ్చాడు. ఈ నేపథ్యంలో, మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో పవన్ ను కలిసిన రైతు నవీన్ ఆయనకు రైతుల సమస్యలపై వినతిపత్రం అందించారు.

నవీన్ హిందూపురం నుంచి ఎడ్లబండిపై బయల్దేరి మంగళగిరి చేరుకున్నాడు. తన ప్రయాణంలో భాగంగా ఎడ్లబండిపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తూ, మార్గమధ్యంలో రైతులను కలుస్తూ, పంట పొలాలను పరిశీలిస్తూ 27 రోజుల్లో మొత్తం 760 కిలోమీటర్లు ప్రయాణించారు. కొన్నిరోజుల కిందటే మంగళగిరి చేరుకున్నాడు.

పవన్ ను కలిసేందుకు మంగళగిరిలో కొన్ని రోజులు వేచి చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఈ ఉదయం జనసేనానిని కలిసిన ఆ యువ రైతు రాష్ట్రంలో రైతుల సమస్యలను ఆయనకు వివరించారు. రైతుల బాగు కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

పవన్ తో భేటీ అనంతరం యువ రైతు నవీన్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారని వెల్లడించాడు. కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, ముఖ్యంగా దళారీ వ్యవస్థ లేకుండా చేస్తామని మాటిచ్చారని నవీన్ హర్షం వ్యక్తం చేశాడు.

## ఆ నిర్మాణాలను కూల్చబోం హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని, కానీ హైడ్రా ఏర్పడిన తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామని కమిషనర్ (హైడ్రా) రంగనాథ్ తెలిపారు. అంటే జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.

మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ... గతంలో అనుమతి తీసుకొని ఇప్పుడు నిర్మిస్తున్న నిర్మాణాల వైపు తాము వెళ్లబోమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వాటి కూల్చివేతలు మాత్రం తప్పదన్నారు. కొత్తగా అనుమతులు తీసుకుంటే హైడ్రా పరిశీలిస్తుందని తెలిపారు.

ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణకు హైడ్రా పని చేస్తోందన్నారు. హైడ్రా పేదల జోలికి వెళ్లదని స్పష్టం చేశారు. పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తోందనేది తప్పుడు ప్రచారమని, అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.



# నంద్యాల మహిళా వైద్యుల ఆధ్వర్యంలో ఆరోగ్యం పై కళాశాల స్థాయి క్విజ్ పోటీలు







నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 17 . పల్లె వెలుగు :భారతీయ వైద్య సంఘం నంద్యాల మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రామక ృష? పీజీ కళాశాల ఆడిటోరియంలో కళాశాలల స్థాయిలో ఆరోగ్యం, వైద్యం పై బాలికలకు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో, కార్య దర్శి డాక్టర్ అనూష సహకారంతో నిర్వహించిన ఈ క్విజ్ పోటీలలో శాంతిరాం ఫార్మసీ కళాశాల, రామక ృష? డిగ్రీ కళాశాల, ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాల, ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నేషనల్ డిగ్రీ కళాశాల, రావుస్ జూనియర్ కళాశాలలకు చెందిన ఆరు బాలికల జట్లు పాల్గొన్నాయి.డాక్టర్ కల్పన,డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనూష, డాక్టర్ శశి కిరణ్,డాక్టర్ శిల్పా వివిధ రౌండ్లకు క్విజ్ మాస్టర్లు గా,రౌండ్ కు 12 ప్రశ్నలు చొప్పున నాలుగు రౌండ్లు, ఒక రాపిడ్ ఫైర్ రౌండ్ నిర్వహించిన ఈ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన శాంతిరాం ఫార్మసీ కళాశాల, ద్వితీయ స్థానం సాధించిన రామక ృష? డిగ్రీ కళాశాల జట్లకు ట్రోఫీలు, పాల్గొన్న ఆరు జట్ల సభ్యులకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో రామక ృష? విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామక ృషా?రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, రాష్ట్ర ఐఎంఏ మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ, మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్ ప్రసన్న,డాక్టర్ శిల్ప, డాక్టర్ శశికిరణ్, పోషకాహార నిపుణురాలు తేజస్విని, కళాశాల అధ్యాపకులు లలితా సరస్వతి అధిక సంఖ్యలో కళాశాలల విద్యార్థినిలు పాల్గొన్నారు.

ముగింపు కార్యక్రమంలో డాక్టర్ రామక ృషా?రెడ్డి మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ముందు స్థానంలో ఉన్నారని ప్రత్యేకించి మహిళా వైద్యులు ఇటీవల కాలంలో వివిధ విద్యాసంస్థలలో వైద్య అవగాహన సదస్సులు నిర్వహించడం, అటవీ ప్రాంతాలలో వైద్య శిబిరాలు నిర్వహించడం ప్రశంసమనీయమని కొనియాడారు.డాక్టర్ కల్పన, డాక్టర్ రవి క ృష?, డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ వైద్యులు సామాజిక బాధ్యతలో భాగంగా సామాజిక సేవ, సాంస్క ృతిక, క్రీడా కార్యక్రమాలను విస్త ృతంగా నిర్వహిస్తున్నామని ప్రజలతో మమేకం కావడమే తమ లక్ష్యమని అన్నారు. విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కల్పించడం ద్వారా వారు తమ కుటుంబాలలో, చుట్టుపక్కల ఉన్న ప్రజలలో ఆరోగ్య జాగ్రత్తలపై వివరించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు.

## వై ఎస్ షర్మిల పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 17, పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిలమ్మ పుట్టినరోజు సందరరేగా మంగళవారం ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బరుగొడ్ల హుస్సేన్ భాష ఆధ్వర్యంలో కందుకూరు గ్రామంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసి, దివ్యాంగుడు జైపాల్ కు మూడు చక్రాల సైకిల్ అందించి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందరరేగా హుసేన్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా ప్రతి పేదవాడి అండ అన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మ పార్టీలోకి వచ్చినప్పటి నుండి పార్టీకి పూర్వ వైభవం వచ్చిందన్నారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు సేవకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రజలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అనుముల శేఖర్, చిన్న బాలు, ఫక్రుద్దీన్, మాలి పంతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కారాగారము భద్రత ను పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్







**జిల్లా కారాగారము భద్రత పై జైలు అధికారులకు పలు సూచనలు చేసిన ..జిల్లా ఎస్పీ.**

**జైలు జీవితాన్ని ఖైదీలు ఒక గుణపాఠంలా తీసుకోవాలి.**

**పరివర్తనతో మంచి భవిష్యత్తు వైపు కొనసాగాలి.**

కర్నూలు పల్లె వెలుగు జిల్లా కారాగారము యొక్క భద్రత ద ృష్ట్యా కర్నూలు , పంచలింగాల దగ్గర ఉన్న జిల్లా కారాగారము ను కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మంగళవారం సందర్శించారు. సెక్యూరిటి రివ్యూ కమిటి సంధర్బంగా అంతర్గత భద్రత పై జైలు అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా కారాగారము పరిసరాలను, ఖైదీల గదులు, ఖైదీల కొరకు వచ్చే సందర్శకుల గది ని , ఖైదీల కు ఇచ్చే ఆహార పదార్థాల నాణ్యాత ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారి యొక్క బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఖైదీలు జైలు జీవితాన్ని గుణపాఠంలా తీసుకుని జైలు నుండి విడుదల అయిన తర్వాత మంచి భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని తెలిపారు.

ఖైదీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, భద్రత లోపాలు లేకుండా చూసుకోవాలని అంతర్గత భద్రత పై జైలు సెక్యూరిటి కమిటి వారితో మాట్లాడారు. భద్రత పరంగా ఎటువంటి సమస్యలున్నా తమ ద ృష్టి తీసుకురావాలని, ఖైదీలలో పరివర్తన కోసం తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేశారు. తదనంతరం జైలు పరిసరాలు పరిశుభ్రంగా , ఆహ్లాదకరంగా ఉన్నాయని జిల్లా ఎస్పీ సంత ృప్తి వ్యక్తం చేసి జైలు విజిటింగ్ బుక్ లో సంతకం చేశారు. ఈ భద్రత రివ్యూ కమిటి సమాశంలో జిల్లా కారాగారము పర్యవేక్షణాధికారి చంద్రశేఖర్ , జిల్లా సబ్ జైళ్ళ అధికారి డి. నరసింహా రెడ్డి , డిప్యూటి జైలర్ లు అనిల్ కుమార్ రెడ్డి, నాగరాజు, మెడికల్ ఆఫీసర్ డా. జగధీష్, డిసిఆర్ బి సిఐ గుణశేఖర్ బాబు , సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సదుపాయం అందజేయండి

**వైద్యులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు ....రోడ్డు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వైద్యులను ఆదేశించారు.

ఓర్వకల్లు మోడల్ పాఠశాల విద్యార్థులు తమ గ్రామం నుండి ఆటోలో వెళ్తూ రోడ్డు దాటుతున్న సమయంలో ఆటోను లారీ వెనుక నుండి ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది..ఈ ప్రమాదంలో 5 మంది విద్యార్థులకు గాయాలు అయి, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో కలెక్టర్ గాయపడిన విద్యార్థులను పరామర్శించారు.. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ గాయపడిన విద్యార్థులను.పరామర్శించారు..విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులనుఅడిగితెలుసుకున్నారు..విద్యార్థుల ఆరోగ్యం బాగుందని, సుమంత్ అనే ఒక విద్యార్థి తలకు, పొట్టకు గాయాలు అయ్యాయని, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్లు కలెక్టర్ కు వివరించారు.. మిగతా విద్యార్థులు, ఆటో డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం లేనప్పటికీ వారిని వెంటనే డిశ్చార్జ్ చెయ్యకుండా ఒక రోజు మొత్తం అబ్జర్వేషన్ లో ఉంచి, తగిన వైద్యసేవలు అందచేయాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు..వీరి ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్ పాల్, ప్రొఫెసర్ ఆఫ్ సర్జరీ డా.రామక ృష?, వైద్య సిబ్బంది ఉన్నారు.





# జాతీయస్థాయిలో హెడ్ కానిస్టేబుల్ కుమారుడి ప్రతిభ.





**జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే పోటీలలో ఆంధ్రప్రదేశ్ కి మొదటిసారి స్వర?ం. క్రీడాకారులను అభినందించిన....జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ .**

కర్నూలు పల్లె వెలుగు ...జాతీయ స్థాయిలో ఢీల్లీ లో జరిగిన కరాటే అండర్-17 (66 కిలోల విభాగం) పోటీలలో కర్నూలు సిసియస్ విభాగంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ వాసు కుమారుడు మన్నెపు వెంకట దినేష్ స్వర?ం సాధించాడు. ఈ గేమ్స్ లలో కర్నూలు జిల్లాకు చెందిన కె. హవీష్, పి. హేమంత్ కుమార్ రెడ్డి, సాయి అక్షిత, రుషికేశ్, యస్మిత లు వెండి, కాంస్యం పతకాలు సాధించారు. ఈ సంధర్బంగా మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ క్రీడాకారులను అభినందించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, కర్నూలు జిల్లా కు మంచి పేరు , ప్రఖ్యాతులు సాధించిన క్రీడాకారులను పోలీసు అధికారులు , సిబ్బంది అందరూ అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఢీల్లీలో డిసెంబర్ 9 న ప్రారంభమై డిసెంబర్ 15 న ముగిశాయి.ఈ జాతీయ స్థాయి గేమ్స్ లలో భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, కర్నూలు మూడవ పట్టణ సిఐ శేషయ్య , ఆర్ ఐ నారాయణ, కోచ్ జగదీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**






కర్నూలు, పల్లె వెలుగు .......రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు..

మంగళవారం కర్నూలు రూరల్ మండలం రుద్రవరం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడారు.. భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని సూచించారు..పాస్ బుక్ మ్యుటేషన్, సర్వే, లాంటి సమస్యలను యూజర్ ఛార్జ్ ఫీజు లేకుండా ఆన్లైన్ లో నమోదు చేసి పరిష్కారం చూపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలకు సూచించారు..అనంతరం తహశీల్దార్, సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ని అర్జీలు వచ్చాయి ? ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేశారు అని వివరాలు అడిగి తెలుసుకున్నారు..అవసరమైన వాటికి ఫీల్డ్ ఎంక్వైరీ చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.. అర్జీలను ఆన్లైన్ లో నమోదు చేసి ప్రింటెడ్ రశీదు ఇవ్వాలన్నారు..నెలలోపు సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు..గ్రామానికి స్మశాన వాటిక కావాలని ప్రజలు విజ్ఞప్తి చేయడంతో అందుకు సంబంధించి తగిన ప్రతిపాదనలు పంపాలని ఇంఛార్జి తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

కార్యక్రమంలో కర్నూలు రూరల్ ఇంఛార్జి తహశీల్దార్ వెంకటలక్ష్మి ,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటాం





**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**

**కర్నూలు, పల్లె వెలుగు** .....నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ కు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు

మంగళవారం నగరంలోని కేంద్రీయ విద్యాలయ్ లో విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ సమావేశాన్ని కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు..

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఈ విద్యా సంవత్సరంలో జరిగే 10వ, 12వ తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అధ్యాపకులకు సూచించారు.. కేంద్రీయ విద్యాలయ్ లో విద్యను అభ్యసించే విద్యార్థులకు విద్యతో పాటు అన్ని మౌలిక వసతులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు..

మౌలిక వసతుల కల్పనలో భాగంగా విద్యార్థుల కోసం పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్ కోర్టు, స్కేటింగ్ కోర్టు, క్రికెట్ ప్రాక్టీస్ కు సంబంధించి ఏర్పాటు చేసేందుకు తగిన ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ప్రిన్సిపల్ ను ఆదేశించారు.. అలాగే విభిన్న ప్రతిభావంతులు అయిన విద్యార్థుల కోసం గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఫస్ట్ ఫ్లోర్ కు వెళ్లేందుకు ర్యాంపు ఏర్పాటు, మార్నింగ్ అసెంబ్లీలో విద్యార్థులు ప్రేయర్ చేసేందుకు వీలుగా ఒక ఓపెన్ షెడ్ ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశించారు.. ఒకేషనల్ కోర్సు ల్యాబ్ మంజూరు అయినందున,ఇందుకు సంబంధించి పరిపాలనా ఆమోదం కోరుతూ ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు..అలాగే ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటికి కూడా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని, ఈ ప్రతిపాదనలను కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ద్వారా కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు పంపి నిధులు మంజూరు కోరుతామని కలెక్టర్ తెలిపారు. కేంద్రీయ విద్యాలయ్ ప్రిన్సిపల్ పాయల్ ప్రియదర్శిని మాట్లాడుతూ విద్యాలయ ప్రగతికి మేనేజ్మెంట్ కమిటీ అందిస్తున్న సహకారం విలువైనదని ప్రశంసించారు.. తమ కేంద్రీయ విద్యాలయ్ పియం శ్రీ పథకం కింద ఎంపిక అయిందని తెలిపారు.. పాఠశాల ప్రగతి గురించి ప్రిన్సిపల్ కమిటీ సభ్యులకు పిపిటి ద్వారా వివరించారు.తొలుతగా కేంద్రీయ విద్యాలయానికి చేరుకున్న చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ కు విద్యాలయ్ %చీజజ% స్కౌట్స్ ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసరెడ్డి, పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సి. శ్రీనివాసరావు, కేంద్రీయ విద్యాలయ్ సిబ్బంది ఆంజనేయులు, హిమబిందు, నూర్ బాషా, షేక్షావలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వణికిస్తున్న చలి

**-8 గంటలైన తగ్గని చలి తీవ్రత -చలి మంటల వద్దే ప్రజలు . -10 అయిన కురుస్తున్న మంచు**



**కొత్తపల్లి: డిసెంబర్ 17 పల్లె వెలుగు** గ్రామీణా ప్రాంతాల్లో ప్రజలను చలి భూతం వణికిస్తుంది. సాయంకాలం 6 గంటల నుంచే చలి తీవ్రత ఎక్కువ అవుతుంది. ఉదయం 8 గంటలైన చలి తీవ్రత తగ్గడం లేదు. దీంతో గ్రామీణులు వీదుల్లో చలిమంటల వద్దే కాలక్షేపం చేస్తున్నారు. గ్రామాలలో, పంటకోతలు అయిన పంటపొలాల్లో ఉదయం 10 గంటలైన పొగమంచు కురుస్తుంది. దీంతో చలీ పులిలా గాండ్రిస్తుందని ప్రజలు వాపోతున్నారు. చలి తీవ్రత తగ్గేవరకు ఆయాసం, ఇతర వ్యాధులు ఉన్నవారు బయటికి వచ్చేందుకు బెంబేలెత్తి పోతున్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనకు బలమైన పునాదులు అవసరం

**కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్**



**కర్నూలు పల్లె వెలుగు**...మండల ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు భాష మరియు గణితంలో పునాది బలంగా ఉంటేనే అదుతేమైన ఫలితాలు సాధించవచ్చు అని, మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను ,టెక్నాలజీలను ఉపయోగించాలని, విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణం లో అభ్యసనం జరిగేలా చూడాలని కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి విచ్చేసిన ఉపాధ్యాయులతో చర్చించడం జరిగినది .ఎఫ్ ఎల్ ఎన్ జిల్లాస్థాయి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం శ్రీ లక్ష్మీ శ్రీనివాస కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ బి. తాండ్రపాడు లో కార్యక్రమం మొదలైంది. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ రమేష్ , ఏ ఎం ఓ. డాక్టర్ షేక్ రఫీ , కేఆర్పీలు, డిఆర్పీలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కిల్కారీ మెసేజ్ విధానము" పై అధికారులకు శిక్షణ కార్యక్రమం



**కర్నూలు పల్లె వెలుగు** ..కర్నూలు వైద్య కళాశాల ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ %వా% . భాస్కర్ ఆద్వర్యంలో "కిల్కారీ మెసేజ్ విధానము" పై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు / పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ అధికారులకు కిల్కారీ ప్రోగ్రాం రీజినల్ కోఆర్డినేటర్ కీర్తి ద్వారా ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడమైనది.

ఈ సందరరేగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో మాతా శిశు సేవలు బలోపేతం చేయుటలో భాగంగా " కిల్కారీ మెసేజ్ విధానము" ప్రారంబించనున్నట్లు తెలియచేసారు. ఈవిధానం లొ గరిణీ స్త్రీలకు 4 వ మాసము నుండి కాన్పు తరువాత ఒక సంవత్సరం వరకు వారానికి ఒక సారి ( 72 వారాలు ) వాయిస్ మెసేజ్ ( రెండు నిమిషాలు ) 01244451660 నెంబర్ నుండి వచ్చునని తెలిపారు. ఏదేని కారణం వల్ల గరిణీ / తల్లి ఆ వాయిస్ మెసేజ్ వినలేకపోయినచో తరువాత 14423 నెంబర్ కు కాల్ చేసి వాయిస్ మెసేజ్ ను వినడానికి అవకాశమున్నదని, ఈ కాల్స్ పూర్తిగా ఉచితమని ఎలాంటి కాల్ చార్జెస్ ఉండవని వారు తెలిపారు.కిల్కారీ ప్రోగ్రాం రీజినల్ కోఆర్డినేటర్ కీర్తి మాట్లాడుతూ ఈ వాయిస్ మెసేజ్ ల ద్వారా ముఖ్యంగా 4 అంశాల ( మాత ృ ఆరోగ్య సేవలు, శిశు ఆరోగ్య సేవలు, వ్యాది నిరోధక టీకాలు,కుటుంబ నియంత్రణ సేవలు ) గురించి సలహాలు మరియు సూచనలు ప్రీ రికార్డేడ్( డాక్టర్ అనిత ) వాయిస్ మెసేజ్ రూపంలో వచ్చునని తెలియచేసారు. ఈ విధానం ద్వారా గరిణీ స్త్రీలు మరియు 1 సం%××% లోపు పిల్లలు కల తల్లులు మాతా శిశు సేవలను సమయాను సారంగా ఉపయోగించుకొనడానికి దోహదపడునని తద్వారా మాతా శిశు మరణాలు



తగ్గునని వారు తెలిపారు.కాబట్టి ఆశా నోడల్ అధికారులు, %ూచీవీ% మరియు %ూూనాూ% కార్యకర్తలు కిల్కారీ మెసేజ్ విధానము పై తల్లులకు అవగాహన కల్పించాలని, మరియు %=జ౧% పోర్టల్ లొ గర్భవతుల పోన్ నెంబర్ సరిగా అప్లోడ్ చేయాలని తెలియచేసారు. ఈ కార్యక్రమం లొ %ణ×ూ% డాక్టర్ నాగప్రసాద్ బాబు ,%ూూ =దీూఖ% హేమలత , డిపి ఎన్ హెచ్ఓ అన్నపూర? , డి ఈ ఎం ఓ శ్రీనివాసులు , %ూూ% హేమసుందరం , డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ మొబిలైజర్ ప్రసాద్, డిప్యూటీ డెమో చంద్రసేకర్ రెడ్డి హెచ్ ఈ పద్మావతి పీహెచ్ఎన్ మీనాక్షి,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల 65వ వారోత్సవాలు

**రుద్రవరం పల్లె వెలుగు** వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జజ్జారి మరియదాస్ గారి ఆధ్వర్యంలో 65వ అంతర్జాతీయ దివ్యాంగ వారోత్సవ సభ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో భాగ్యలక్ష్మిగారు మాట్లాడుతూ వికలాంగులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సౌకర్యాలను వారి సహాయ సహకారాలు అందించడానికి మా వంతు సహకారం చేస్తామని తెలియజేశారు. మరియు ఈ కార్యక్రమంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి అధ్యక్షులు జర్జారి మరియదాసు గారు మాట్లాడుతూ వికలాంగులకు రావాల్సిన 35 కేజీల రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మరియు వికలాంగులకు ఫిలప్ చేయాల్సినటువంటి బ్యాక్లాగ్ పోస్టులు ప్రభుత్వం త్వరగా చర్య తీసుకొని వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకోవడానికి సహకరించిన దాతలు అందరికీ క ృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా వికలాంగుల పూర? వాస కేంద్రం స్పెషల్ ఎడ్యుకేటర్ నాగరాజు, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగులకు కావాల్సిన సహాయ పరికరాలు అన్ని వికలాంగులకు కేంద్రం నందు అప్లై చేసుకోగలరని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ మండల సెక్రెటరీ కొత్తూరు సత్తార మందులూరు గ్రామ అధ్యక్షులు బాల ఎల్లప్ప, మండల సలహాదారులు మహిళా అధ్యక్షురాలు శివ నాగమ్మ, మరియు డిపి మస్తాన్వలి, గురుమూర్తి, ఎల్లయ్య, నందవరం మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు




# జిల్లా ఆర్థిక ప్రగతికి బ్యాంకర్ల సహకారం భాగస్వామ్యం ఎంతో అవసరం

## డిసిసి, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా జల కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలు

**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 17 పల్లె వెలుగు** సమాజ ఆర్థికాభివ ృద్ధి తోపాటు.. జిల్లా ఆర్థిక ప్రగతిలో బ్యాంకర్ల భాగస్వామ్యం, సహకారం ఎంతైనా అవసరం అని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ పేర్కొన్నారు.

మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టెటివ్ కమిటీ (డి సి సి )డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ( డిఎల్ఆర్సి) బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఎళీళీణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రుణాలు అందించడంలో సెప్టెంబర్ మాసంతానికి గాను.. వైఎస్ఆర్ జిల్లా పురోగమనంలో కొనసాగుతున్నందుకు బ్యాంకర్లను అభినందించారు. బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత ద ృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివ ృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు.

జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివ ృద్ధి, సాధికారిత... పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశానుసారం వికసిత భారత్ లక్ష్య సాధనలో భాగంగా.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర? ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివ ృద్ధి పథంలో నడిపించాలన్నారు.




అన్ని రంగాల అభివ ృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివ ృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

దేశ ఆర్థిక అభివ ృద్ధికి ప్రధాన మూలాలు గ్రామ సీమలే అని.. అత్యంత సమర్థవంతమైన ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలే అందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అభివ ృద్ధి తిరోగమనంలో ఉన్న ఆయా బ్యాంకు శాఖలు అందుకు కారణాలను తెలియజేయాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక ద ృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 సెప్టెంబర్ 30వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17,939 కోట్లకు గాను.. రూ.12,309 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 68.61% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో నాబార్డ్ ఏజీఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ నవీన్ కుమార్, కెనరా బ్యాంకు ఏజీఎం మురళి మోహన్, ఎస్బిఐ ఎజీఎం వాణీ కిషోర్ కుమార్ రెడ్డి, యూబీఐ ఎజీఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజీఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ, మెప్మా పిడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. శారదమ్మ, పరిశ్రమల శాఖ జీఎం చాంద్ బాషా, వసాయ అనుబంధశాఖల అధికారులు, డిక్కీ కో.ఆర్డినేటర్ శివశంకర్, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పరిశుభ్రత పై శిక్షణా కార్యక్రమం.



బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు రెండో విడత స్థానిక ప్రజా ప్రతినిధులైన సర్పంచులకు, మరియు మండల స్థాయి అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓఆర్డి. మల్లిఖార్జున ట్రైనర్ క ృష? మూర్తి పాల్గొని,గ్రామాల పరిశుభ్రతతో పాటు స్థిర అభివ ృద్ధిలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలకు వచ్చే ఫండ్స్, వైద్యం, ప్రణాళికలు తదితర అంశాలపై సర్పంచులకు, స్థానిక అధికారులకు వివరించారు.

# పొలం పిలుస్తోంది' కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తం...

**వెలుగోడు డిసెంబర్ 17 పల్లె వెలుగు** వెలుగోడు గ్రామం జమ్మి నగర్ తాండ లో మండలవ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు, రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు, భూసార పరీక్ష ఆధారిత ఎరువులు మాత్రమే వాడాలని, పెట్టుబడి ఖర్చులు తగ్గించి ఆర్థికంగా రైతులు లాభసాటి వ్యవసాయం చేయాలని ఏవో తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయిలో మినుము పంటను పరిశీలించి రాత్రివేళ తక్కువ ఉషో?గ్రతలు ఉన్నందున మంచుకు తెగులు విపరీతంగా సోకే అవకాశం ఉన్నందున సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో తో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి సుధారాణి, వ్యవసాయ సహాయకులు రామక ృష? నాగమణి పలువురు రైతులు పాల్గొన్నారు.



**కిసాన్ మేళాకు రైతులు తరలి రావాలి...**

నంద్యాల పట్టణంలో ఈనెల 18 నిర్వహిస్తున్న కిసాన్ మేళాకు రైతులు తరలివచ్చి సద్వినియోగం చేసుకోవాలని వెలుగోడు మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. నంద్యాల వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించే ఈ కిసాన్ మేళాకు రాష్ట్ర మంత్రులతో పాటు వ్యవసాయంలో నిషా?తులైన సాంకేతిక నిపుణులు పాల్గొంటారని రైతులు తమ సమస్యలకు నివ ృత్తి కలిగించుకోవచ్చని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కరించుకోండి,

## తహశీల్దార్ రత్న రాధిక,

**ఆత్మకూరు డిసెంబర్ 17 పల్లె వెలుగు** మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులో ప్రజలు రైతులు భూ సంబంధిత సమస్యలు ఉంటూ పరిష్కరించుకోవాలని తహశీల్దార్ రత్న రాధిక అన్నారు, మంగళవారం మండలంలోని వడ్ల రామాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు, పట్టాదారు పేరు మార్పు కోసం, 1, యాప్ లైన్ కోసం,10, పట్టాదారు పాస్ పుస్తకం కోసం,1,మొత్తం 12 దరఖాస్తులు వచ్చినట్లు తాహశీల్దార్ రత్న రాధిక తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల ప్రజలకు సంబంధించిన భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను శ్రీకారం చుట్టిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు, పట్టాదారు పాస్ పుస్తకం పేరు మార్పు రాస్తా పంచాయతీ తదితర భూ సంబంధిత సమస్యలు ఏవైనా ఉంటే రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని అన్నారు, ఈ సదస్సులలో డిప్యూటీ తహశీల్దార్ ఆంజనేయులు, మండల సర్వేయర్ రాజశేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ, వ్యవసాయ విస్తీర? అధికారి రాజశేఖర్, ఎంపీఈవోలు ముర్తుజావలి, రవి గౌడ్, పక ృతి వ్యవసాయ సిబ్బంది, అర్బన్ రైతు భరోసా కేంద్రం చైర్మన్, రైతు సంఘం నాయకులు బైరాపురం మహబూబ్ బాషా రైతులు తదితరులు పాల్గొన్నారు,



# భూసార పరీక్షలు చేయిస్తే.... అధిక దిగుబడులు,. ఏవో విషు?వర్ధన్ రెడ్డి,



**ఆత్మకూరు డిసెంబర్ 17 పల్లె వెలుగు** రైతులు పంటలను సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవాలని దీని వల్ల భూమికి అవసరమైన ఎరువులు వాడటం వల్ల పంటలు ఏపుగా పెరిగి పంట దిగుబడి అధికమవుతుందని మండల వ్యవసాయ అధికారి విషు?వర్ధన్ రెడ్డి అన్నారు, మంగళవారం మండల పరిధిలోని బాపనంతాపురం ఆత్మకూరులో గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో నిర్వహించారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పంటలు సాగుకు ముందుకు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని అన్నారు, వాటి ఫలితంగా సరైన సమయంలో అవసరమైన ఎరువులు వాడితే అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు, రవిలో పంటలు సాగు చేసే రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పంట నమోదు చేసుకోవాలన్నారు, విత్తనాలు విత్తేముందు విత్తన శుద్ధి చేయాలని అన్నారు, పంటల సాగులో రసాయనాల వాడకాన్ని తగ్గించి పక ృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కోరారు, ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ ఎంపీ ఓలు మూర్తి జావలి రవి గౌడ్ పక ృతి వ్యవసాయ సిబ్బంది, అర్బన్ రైతు భరోసా కేంద్రం చైర్మన్, రైతు సంఘం నాయకులు బైరాపురం మహబూబ్ బాషా రైతులు తదితరులు పాల్గొన్నారు,

# కరాటే పోటీల్లో లిటిల్ విద్యార్థుల ప్రతిభ

**వెలుగోడు డిసెంబర్ 17పల్లె వెలుగు:** జాతీయ స్థాయి కరాటే పోటీలలో లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం లిటిల్ ఏంజెల్స్ కరస్పాండెంట్ ఇమ్మానియేల్ మాట్లాడారు. 27వ జాతీయస్థాయి ఐట నేషనల్ ఐటిఎఫ్ టైక్వాన్-డు ఛాంపియన్షిప్-2024 పోటీలు నిర్వహించారని తెలిపారు. పోటీలలో లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వై నాగ జస్వంత్ రెడ్డి(గోల్డ్ మెడల్ ), ఎస్ ఇరాన్ , ఎస్ తేజస్ గౌడ్ (బ్రోన్జ్ మెడల్) పోటీల్లో ప్రతిభ కబరిచి మెడల్ సాధించారని అన్నారు. జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బంగారు, కాంస్యం పతకాలు సాధించిన క్రీడాకారులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అప్పియ ప్రశాంత, అధ్యాపక బ ృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నాటు సారా బట్టీలు ధ్వంసం.... కేసు నమోదు

## ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్

**ఆత్మకూరు డిసెంబర్ 17 పల్లె వెలుగు**. నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించి సారాబట్టీలను తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్ కుమార్.తెలిపారు,మంగళవారంఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామ అడవి సమీప ఆవుల బరక ప్రాంతంలో దాడులు నిర్వహించామన్నారు, ఈ తాడుల్లో సారాబట్టిని తయారు సిద్ధంగా ఉన్న 700 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామన్నారు, నాటు సారా నిర్మాణాలకు ప్రతి ఒక్కరు క ృషి చేయాలని ఎక్సైజ్అధికారులకు సహకరించి నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చి దిద్దుకునేందుకు ముందుకు రావాలని కోరారు, ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు వీరస్వామి,జగదీష్, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,



# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించండి

## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



**కర్నూలు పల్లె వెలుగు** .... విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం పాణ్యం నియోజకవర్గంఓర్వకల్లు పోలీస్ స్టేషన్ సమీపంలో విద్యార్థులు వెళుతున్న ఆటోను ఢీకొన్న లారీ ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి, వారందరినీ వెంటనే కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను నంద్యాల జిల్లా అధ్యక్షులు మరియు పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.



# గొరుమానకొండ కొలుములపల్లె లో పొలం పిలుస్తోంది.



**బేతంచెర్ల డిసెంబర్ 17 పల్లె వెలుగు**. బేతంచెర్ల మండలం గొరు మానకొండ మరియు కొలుముల పల్లె గ్రామాల్లో బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రస్తుతం రబీ సీజన్ లో వేసిన మొక్క జొన్న , శనగ మరియు ఇతర పంటల పై వచ్చు పురుగురియు తెగుళ్ల గురించి వివరించడం జరిగింది.

వరి మరియు మామిడి పంటలకు ఈ నెల 31 వ తేది వరకు పంట భీమా ప్రీమియం కట్టుకోవడానికి సమయం ఉంది అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఎఈఓ మధు అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్ మరియు ఎంపిఈఓ తైసీన్ బేగం రైతులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి



**కొత్తపల్లి: డిసెంబర్ 17 పల్లె వెలుగు**. రైతులు వారి భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. మంగళవారం మండలంలోని ఎర్రమఠం గ్రామంలో రెవెన్యూ గ్రామ సదస్సును సర్పంచు బాల ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులకు ఉన్న భూ సమస్యలను రూపుమాపేందుకు రెవెన్యూ గ్రామ సదస్సులు ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అందులోభాగంగానే 4 మంది రైతులు భూమి సర్వేకోసం, 2 రైతులు ఆర్వో సమస్యలను పరిష్కరించాలని ధరఖాస్తు చేసుకున్నారన్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీప్యూటీ తహసీల్దార్ పెద్దన్న, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల బంది లో మొసలి.. అధికంగా శ్రమించిన అధికారులు

**కేసీ కెనాల్ లో మొసలి ఫారెస్ట్ అధికారులు బంధించారు ,**

**మొసలి జాడ గుర్తించలేక ఫారెస్ట్ అధికారులు నానా అవస్థలు,**

**వారం రోజులుగా కేసీ కెనాల్ లో మొసలి హల్చల్,**

**ప్రజలు , రైతులు భయాందోళనకు గురి.**





పాములపాడు , డిసెంబర్ 17 పల్లె వెలుగు
నంద్యాల జిల్లా పాములపాడు మండలం కేసీ కెనాల్ లో హల్చల్ మొసలిని మంగళవారం ఫారెస్ట్ అధికారులు పట్టేశారు . వారం రోజులుగా మొసలి బానకచర్ల రెగ్యులేటర్ గేట్ల చక్కర్లు కొట్టింది. మొసలినీ అదుపులోకి తీసుకోవడానికి ఫారెస్ట్ అధికారులు నానా అవస్థలు పడాల్సి వచ్చింది. గత వారం రోజులుగా మొసలిని ఫారెస్ట్ అధికారులకు కనిపించిన మొసలిని పట్టుకోవడానికి ప్రయత్నించిన నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల వాటిని పట్టుకోవడంలో సాధ్యం కాలేదు. అయితే కేసు కెనాల్ నీటి ప్రవాహాన్ని తగ్గించి , మొసలిని ఫారెస్ట్ అధికారులు పట్టుకొని బోను సహాయంతో ఫారెస్ట్ అధికారులు పట్టుకొని మొసలిని వాటిని వ్యాను సహాయంతో తరలించారు. వారం రోజులుగా రైతులు ప్రజలు భయాందోళన గురైన వారు ఒక్కసారి ఊపిరి పిలుచుకున్నారు. మొసలి ఆపరేషన్ సక్సెస్ ఎఫ్టిఓ ఎంఎ ఖాన్ , సుజాత. హుస్సేన్ పీరా .వెంకటేశ్వర్లు, యాఫ్ యస్ ఓ గోపి డాక్టర్ వెస్లీ, రామకోటి ఏ బి ఓ వెంకటేశ్వర్లు తదితర ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు చీరల పంపిణీ



పల్లె వెలుగు డిసెంబర్ :17 క్రిస్మస్ సందరరేగా డోన్ పట్టణం డివిజన్ క్రిష్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ వారు స్థానిక క్రైస్తవ గ్రంథాలయము నందు మున్సిపల్ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునిసిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ హాజరై తమ చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో క్రిష్టియన్స్ జేఏసీ కమిటీ సభ్యులు, ఆదాం, ప్రవీణ్ కుమార్, జాన్సన్ బాబు, ఇర్మియ, పాస్టర్ ప్రవీణ్, ప్రశాంత్ రాజు, యాదగిరి, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు కు చెందిన వసుంధరమ్మ ఆర్థిక సహాయంను అందించారు.

# జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వడంపై ఏపీయూడబ్ల్యూజే హర్షం

కర్నూలు పల్లె వెలుగు ...కర్నూలు
ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో జర్నలిస్ట్ పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ ఇస్తూ జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, డీఈఓ శామ్యూల్ పాల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జీ కొండప్ప, కే నాగరాజు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(%ఏూఖఔజీ%) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్ వీ సుబ్బయ్య, గౌరవ సలహాదారులు వైవీ క ృషా? రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బీ. సుంకన్న, కోశాధికారి అంజి, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా నాయకులు హరికిషన్, మధుసూధన్ గౌడ్, హుస్సేన్ జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, శివ రాజ్ కుమార్, వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు. చాలీ, చాలని వేతనాలు వస్తున్నా సమాజం పట్ల అంకిత భావం భావంతో సమాజంలో జరుగుతున్న అవినీతి, అన్యాయాలను, అక్రమాలను, మూఢనమ్మకాలను, సామాజిక అసమానతలను తదితర అన్ని రకాల సమస్యలను ఎప్పటికప్పుడు జర్నలిస్టులు వెలుగులోకి తెస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు కూడా విద్యను అందించలేక పోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ స్కూల్స్ తో పాటు ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్ ఉచిత విద్య అందించాలని ఏపీయూడబ్ల్యూజే గా కోరడం జరిగింది. తమ విన్నపాన్ని మన్నించి జర్నలిస్టుల పట్ల సహ ృదయం తో కర్నూలు జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్, ఎయిడెడ్ స్కూల్స్ లో జర్నలిస్టు పిల్లలకు మొత్తం ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కలెక్టర్ రంజిత్ భాష, డీఈఓ శామ్యూల్ పాల్ గారు ఆయా స్కూల్స్ యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం నిజంగా అభినందనీయమన్నారు. ఈ ఆదేశాలు జర్నలిస్టుల పిల్లలకు కొంత ఊరట కలిగిస్తుందన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ కు, డీఈఓ కు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, చిరంజీవి, వీడియో జర్నలిస్టు లు స్నేహల్, కిరణ్, చంద్ర శేఖర్ తదితరుల పాల్గొన్నారు

# గొరుమానకొండ కొలుములపల్లె లో పొలం పిలుస్తోంది.



బేతంచెర్ల డిసెంబర్ 17 పల్లె వెలుగు..బేతంచెర్ల మండలం గొరు మానకొండ మరియు కొలుముల పల్లె గ్రామాల్లో బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రస్తుతం రబీ సీజన్ లో వేసిన మొక్క జొన్న , శనగ మరియు ఇతర పంటల పై వచ్చు పురుగురియు తెగుళ్ల గురించి వివరించడం జరిగింది.

వరి మరియు మామిడి పంటలకు ఈ నెల 31 వ తేది వరకు పంట భీమా ప్రీమియం కట్టుకోవడానికి సమయం ఉంది అని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ఎఈఓ మధు అగ్రికల్చర్ అసిస్టెంట్ సురేష్ మరియు ఎంపిఈఓ తైసీన్ బేగం రైతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలి,



ఆత్మకూరు డిసెంబర్17 పల్లె వెలుగు బాల్య వివాహాలు చట్టవిరుద్ధమని బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి మహిళలకు సరైన వయస్సులో వివాహం చేయాలని ఉమెన్ ఎన్ పవర్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ తిరుపతమ్మ, పద్మావతి బాయిలు అన్నారు, మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సూర్య కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు,అవగాహన లోపం వల్లే ఆడపిల్లలను చిన్నచూపు చూస్తూ వారి బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్నారని అన్నారు,

ఆడపిల్ల వు నీకెందుకు చదువు అంటూ అణిచివేతకు గురి చేస్తూ చిన్న వయసులోనే వివాహ న చేస్తున్నారని దీనివల్ల అనారోగ్యం సమస్యలు రావడంతో పాటు బంగారు లాంటి భవిష్యత్తు నాశనమవుతుందని అన్నారు, ఎంతో మేధో శక్తి కలిగిన బాలికలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆడపిల్లలను చదవనిద్దాం బ్రతకనిద్దాం వారి అభివ ృద్ధికి తోడ్పడదాం అనే నినాదం ప్రతి ఒక్క తల్లిదండ్రులది కావాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

# డ్రోన్ కెమెరాతో అసాంఘిక కార్యకలాపాల పైన గట్టి నిఘా : ఎస్ఐ విషు? నారాయణ :




వెలుగోడు డిసెంబర్ 17 పల్లె వెలుగు.: వెలుగోడు మండలంలో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్ కెమెరాలను ఉపయోగిస్తున్నట్టు ఎస్ఐ ఎం విషు? నారాయణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఓపెన్ డ్రింకింగ్, పేకాట, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టి చర్యలు చేపడతామని అన్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో డిపాల్ స్కూల్ వెనక వైపు రెండు ఓపెన్ డ్రింకింగ్ కేస్ లు ఇద్దరి పైన నమోదు తెలిపారు.

# భూ సమస్యలకు పరిష్కారం

జూపాడుబంగ్లా డిసెంబర్ 17 పల్లె వెలుగు రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తాసిల్దార్ పి. సత్యదీప్ కోరారు. మంగళవారం 80 బన్నూరు గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు . భూ సమస్యలకు సంబంధించిన రైతుల నుండి అర్జీలు 8 స్వీకరించారు. రైతుల నుంచి 49దరఖాస్తులు వివిధ రకాల భూ సమస్యలకు సంబంధించినవి వచ్చినట్లు తెలిపారు. ఈ సందరరేగా డిప్యూటీ తాసిల్దారులు పి. సత్యదీప్, నాగన్న మాట్లాడుతూ రైతులకు భూ యజమానులు భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిరీ?త సమయంలో . పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేర్ డి. అతీఫ్ , వీఆర్వోలు అల్లావుద్దీన్, సాయిబాబా ,చంద్రశేఖర్ నాయుడు, గ్రామ సర్వేలు సుధాకర్, మదన్, కిషోర్, మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కోట్ల త్వరగా కోలుకోవాలనిదేవాలయాలలో పూజలు.



బేతంచెర్ల డిసెంబర్ 17( పల్లె వెలుగు ).
డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆరోగ్యం వెంటనే కుదుట పడాలని బేతంచెర్ల టిడిపి నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు బేతంచెర్ల మండలం లోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సాంకేతిక పరిజ్ఞానం వినియోగం.... పట్టణ /గ్రామ శివారు ప్రాంతాలలో డ్రోన్ల ద్వారా ప్రత్యేక నిఘా....

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై**
**నిరంతరం పోలీసు నిఘా ఉంటుంది...**
**ప్రతిరోజూ వివిధ ప్రాంతాలలో ఈ తరహా దాడులు**
**నిర్వహించడం జరుగుతుంది....**
**జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారు**

వెలుగోడు డిసెంబర్ 17పల్లె వెలుగు.: నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా %ఖూా% గారి ఆదేశాలమేరకు వెలుగోడు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విషు? నారాయణ గారి ఆధ్వర్యంలో వెలుగోడు పట్టణంలో నేర నివారణే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సంధరరేగా పట్టణ శివారు ప్రాంతాలలో డ్రోన్ కేమరాల ద్వారా నిఘా పెట్టి భహిరంగంగా మద్యం సేవించే వారిని గుర్తించి పలువురిపై కేసులు నమోదు చెయ్యడం జరిగింది.

జిల్లాలో నేరాలను నియంత్రించుటకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి, నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను, పార్కులను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి, నిఘా ఏర్పాటు చేస్తున్నామని, చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం పర్యవేక్షణ నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

# ఇందిరేశ్వరం గూడెం లో వ్యక్తి దారుణ హత్య,



ఆత్మకూరు డిసెంబర్17 పల్లె వెలుగు.: ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది,ఇద్దరి మధ్య గొడవ కారణంగా సమీప బంధువై గొడ్డలితో అతి కిరాతకంగా నరికి చంపినట్లు గ్రామస్తులు చెబుతున్నారు, వివరాల్లోకి వెళితే మండలంలోని ఇందిరేశ్వరం గ్రామానికి చెందిన అస్రత్ వలి,గొర్రెలు కాసుకుంటూ జీవనం సాగించేవాడు, అదే గ్రామానికి చెందిన మ ృతు డి సమీప బంధువు బావ అయిన షఫీ మధ్య ఘర్షణ జరిగింది, గొర్రెలు కాసుకుంటూ ఇందిరేశ్వరం గూడెం లో ఉంటూ గొర్రెల వద్ద కాపలాగా అక్కడే పడుకునేవారు, అయితే గొర్రెలకు కాపలా విషయమా లేక డబ్బుల సమస్యో తెలియదు కానీ ఇద్దరు గొడవకు దిగారు, చుట్టుపక్కల వారు సర్ది చెప్పడంతో గొడవ సర్దుమనిగింది, అయితే అస్రత్ వలి, గొర్రెల మంద వద్ద రాత్రి నిద్రిస్తుండగా షఫీ గొడ్డెలతో తలపై నరికి అక్కడి నుంచి వెళ్లిపోయాడని అస్రత్ తమ్మునికి ఫోను చేసి మీ అన్నను గొడ్డేలితో నరికి చంపానని పోయి తెచ్చుకపో అని సమాచారం ఇచ్చినట్లు తెలుస్తుంది, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనస్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్త మ ృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,

# ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం

**డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గా బన్నూరు కట్టా పరమేశ్వర్ రెడ్డి.**

**వైస్ చైర్మన్ గా ఎదురూరు తెలుగు రమణ ఎన్నిక.**

**కేసి కాల్వ పరిరక్షణలో గత ప్రభుత్వం విఫలం.**

**రైతన్నల సంక్షేమం కోసం డిసిలు పనిచేయాలి.**

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య .**

నందికొట్కూరు డిసెంబర్ 17 పల్లె వెలుగు

రైతు ప్రయోజనాలే ధ్యేయంగా డీసీలు పనిచేయాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన ముర్వకొండ ముచ్చుమర్రి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా 35 బొల్లవరం డబ్ల్యు యు ఏ జూపాడుబంగ్లా మండలం బన్నూరు కట్టా పరమేశ్వర రెడ్డి , వైస్ చైర్మన్ గా ఎదురూరు తెలుగు రమణ లు ఎన్నికయ్యారు. మంగళవారం నందికొట్కూరు కేసి కాలువ కార్యాలయంలో కేసి కాలువ అధికారులు ఈఈ ప్రతాప్, డీఈ ప్రసాద్ రావు లు డీసీ ఎన్నికలు నిర్వహించారు. చైర్మన్ ,వైస్ చైర్మన్ లను ఎన్నికల అధికారులు ప్రకటించారు . అనంతరం స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్యను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు . ఈ సందరరేగా ఎమ్మెల్యే జయసూర్య మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసి కాలువ 0 నుంచి 120 కీమీ వరకు డీసీ చైర్మన్ పరిధిలోకి వస్తుందన్నారు. కాల్వకట్టల రక్షణ, బలోపేతం ద్వారా గత ఐదేళ్లుగా పూడిపోయిన పంట కాల్వలు, డ్రెయిన్ల పూడికతీత పనులు చేపట్టి సాగునీరు చివరి భూములకు చేరే విధంగా క ృషి చేయాలన్నారు. కేసి కాలువ రక్షణపై గత ప్రభుత్వం పట్టించుకోకపోవడమనే విమర్శలున్నాయి. కల్వర్టుల మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం చేపట్టడంలో డీసీల క ృషి ఎంతైనా ఉందన్నారు. అనంతరం చైర్మన్ పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అండదండలతో నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానంద రెడ్డిల ఆధ్వర్యంలో రైతులకు విస్త ృతంగా సేవలు అందిస్తామని వెల్లడించారు. ఎన్డీఏ



కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు.రైతు ఇబ్బందులు పడకుండా నా శాయశక్తుల రైతుల అభ్యున్నతి కోసం క ృషి చేస్తామని అన్నారు.ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి క ృషిచేసి రైతుల సంక్షేమం కోసం పాటుపడతామన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క డబ్ల్యు యు ఏ ప్రెసిడెంట్ ల కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, రైతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, పలుచాని మహేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి , డబ్ల్యూ ఏలు చంద్రేస్, రాముడు , గోకారి, లక్ష్మాపురంమద్దిలేటి గౌడ్, నిమ్మకాయల మోహన్, కళాఖర్, ప్రేమ్, లాలు, చిన్న వంశీ, అడివప్ప, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ. వైసిపి నాయకులు



జూపాడుబంగ్లా డిసెంబర్ 17 పల్లె వెలుగు మండల పరిధిలోని తరిగోపుల గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ బాలస్వామి మరణించిన విషయము తెలియగానే వైసిపి నాయకులు ఆ గ్రామానికి వెళ్లి పార్థవదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ గ్రామ సర్పంచ్ కుమారుడు వైఎస్సార్సీపీ కార్యకర్త బాలస్వామి 38 సంవత్సరాలు మ ృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు క ృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తోకల క ృషా?రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోసిక తిరుమలేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## సబ్ జైలు ను తనిఖీ చేసిన జిల్లా నాయక్ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి.



నందికొట్కూరు డిసెంబర్17 పల్లె వెలుగు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు మంగళవారం నందికొట్కూరు పట్టణంలోని సబ్ జైలు ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి , మరియు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం శివ రామచంద్రరావు లు సందర్శించి పరిశీలించారు. ఈ సందరరేగా ఖైదీల వివరాలను, వారికి అందుతున్న భోజనం వసతి మెనూ వివరాలను జైలు సూపరిండెంట్ జనార్దన్ ను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఖైదీలను 70 సంవత్సరాలు పైబడిన మరియు వ్యాధులతో బాధపడుతున్న ఖైదీల వివరాలను అర తీశారు. న్యాయవాది నియమించుకొనుటకు ఆర్థిక స్థోమత లేని వారికి న్యాయ సేవలు అందిస్తామని ఖైదిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెల్ విసిటింగ్ న్యాయవాది వి అరుణ్ కుమార్, హెచ్ ఎల్ సి సిబ్బంది, మరియు జైల్ సిబ్బంది డాక్టర్ పి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శతజయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

**రఘురామమూర్తి.**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు**

నందికొట్కూరు డిసెంబర్ 17పల్లె వెలుగు

సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న స్థాపించడం జరిగిందని దేశ స్వతంత్రం కోసం, భూమికోసం భుక్తి కోసం సామాజిక న్యాయం కోసం పోరు సలిపిన ఉద్యమ పార్టీ సిపిఐ పార్టీ అని సిపిఐ శతజయంతి ఉత్సవాల వేడుకలు ప్రతి ఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు రఘు రామమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం నందు నగర అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన సిపిఐ శత జయంతి ఉత్సవాల జయప్రదం కై కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు రమేష్ బాబు, ఏపీ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి రజితమ్మ, పట్టణ ఏఐటీయూసీ నాయకులు రమణయ్య, వీరస్వామి,



షేక్షావలి, మధు పటాన్, మౌలాలి, ఏఐఏఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది,దినేష్ తదితరులు పాల్గొన్నారు.





## హుండీల లెక్కింపు

శ్రీశైలం డిసెంబర్ 17పల్లె వెలుగు

(17 .12.2024)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ. 5,96,92,376/- నగదు రాబడిగా లభించింది.

ఈ ఉండి ఆదాయము భక్తులు గత 26 రోజులు (19.11.2024 2 16.12.20242) సమర్పించడం జరిగింది.

ఈ నగదుతో పాటు 232 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారం, 7 కేజీల 850 గ్రాముల వెండి లభించాయి.

అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు 558, సౌదీఅరేబియా రియాల్స్ 3, ఓమన్ బైసా - 200, కువైట్ దినార్ %--% 12, కత్తారు రియాల్స్ 4, సింగపూర్ డాలర్లు 7, ఆస్ట్రేలియా డాలర్లు 60, కెనడా డాలర్లు - 35, హాంకాంగ్ డాలర్లు 10, యూకే ఫౌండ్స్ 5, ఈరోస్ 115, -50. ఫిలిపిన్స్ పిసో - 20, యూఏఈ దిర్హమ్స్- 15, జాంబియా క్వచ-20, జపాన్ యన్స్ 1000 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమములో యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్సులు

పల్లె వెలుగు ఆంధ్రప్రదేశ్ (డిసెంబర్ 17):-

ఆర్టీసీ ఉద్యోగులకు సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు.

దూరప్రాంతాలకు వెళ్లే డ్రైవర్లు, కండక్టర్లకు రోజుకు రూ.150 చొప్పున నైటౌట్ అలవెన్సులు ఇవ్వాలని నిర?యించారు.

గతంలో ఆర్టీసీ కార్పొరేషన్గా ఉన్నప్పుడు ఈ అలవెన్సులు ఉండగా, వైసీపీ హయాంలో ప్రభుత్వంలో విలీనం చేయడంతో ఎత్తివేశారు.

దాన్ని ఇప్పుడు తిరిగి అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

దీని వల్ల ఉద్యోగులకు నెలకు రూ.5వేల నుంచి రూ.6వేలు అదనంగా అందనున్నాయి.



# తొలి ప్రయత్నం లోనే డి సి 4చైర్మన్ గా ఎన్నిక

**సత్తా చాటుకున్న చెన్నారెడ్డి గారి సంజీవ కుమార్ రెడ్డి.**

**తెలుగు గంగ జలవనురుల శాఖ డి సీ 4 చైర్మన్ గా ఎన్నికైన సంజీవ కుమార్ రెడ్డి**

శిరివెళ్ల : రాజకీయ రంగంలో అడుగుపెట్టిన అతి తక్కువ రోజులలోనే డి సి 4 పదవి కైవసం చేసుకోవడం రాజకీయంగా సంచలనంగా మారింది. రాజకీయ ఆరంగటంతో తొలి ప్రయత్నం లోనే జిల్లా స్తాయి , డిసి 4 చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ వర్గీయులు భూమ మరియు చెన్నారెడ్డి గారి అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. జలవనురుల శాఖ పరిధిలోని తెలుగు గంగ నీటి సంఘం ఎలక్షన్లలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ ,4 అధ్యక్షుడిగా శిరివెళ్ల మండలం గంగవరం గ్రామానికి చెందిన సంజీవ కుమార్ రెడ్డి గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.సంజీవ కుమార్ రెడ్డి ప్రముఖ వ్యాపారవేత్తగా ఉంటూ తన తండ్రి కీర్తిశేషులు చెన్నారెడ్డి గారి పద్మనాభరెడ్డి మరియు బాబాయి చెన్నా రెడ్డి గారి జనార్దన్ రెడ్డి గారి రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నట్లు అయిందని పలువురు అభిప్రాయపడ్డారు.. సంజీవ కుమార్ రెడ్డి డి సి 4 చైర్మన్ గా ఎన్నిక అయినట్లు తెలుగుంగ ఉన్నతాధికారులు ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారం అందజేశారు. ఈ సందరరేగా మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి యామా గుర్రప్ప మహదేవపురం టిడిపి మహేష్ ఇతర టిడిపి ప్రముఖులు నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

